

# జీవితం

కుమారి. చందు కనకదేవి

సాయంత్రం ఆరు దాటుతోంది. నాకుచాలా విసుగ్గావుంది.

హాస్పిటల్ విజిటర్స్‌తో చాలా బిజీగావుంది. పక్కబెడ్ కేసి చూశాను. నా గుండె కలుక్కుమంది. అతనికి ముప్పై ఏళ్ళుంటాయి. బ్యాంకులో మంచి ఉద్యోగం. అంతకంటే ముందు ముందు ఎంతో చక్కని భవిష్యత్తు వున్న అభాగ్యుడు. జబ్బుని జయించలేక రాత్రి వెళ్ళిపోయాడు, చచ్చిపోయాడు.

నా పెదవులపైనో నవ్వు కదిలింది. ఒకళ్ళని చూసి జాలిపడేంత బతుకానాది ?

నేనూ పేషంటునే. చావుకి దగ్గరలోవున్న కాన్సర్ పేషంటుని. ఈ రోజు కాకపోయినా వెలల బతుకేనాది. ఆ సంగతి నాకుతెలుసు.

నా జబ్బేమిటో తెలిసిన మొదటి రోజునే భోరుమని ఏడ్చేసి ఘూరుకున్నాను నేను. గుండెను దిటవుచేసుకున్నాను. ఏడుపునీ, దుఃఖాన్ని మరచిపోయి, బతికే కాసిన్ని రోజు లన్నా శారదతో ఆనందంగా గడపాలను కున్నాను. కాని శారద నన్ను బలవంతంగా హాస్పిటల్లో జాయిన్‌చేసింది నేను బతికి బట్ట కట్టాలన్న ఓ ఆశతో. శారదపట్టుదలకి మరింత బలాన్నిచ్చాడు నా ఫ్రెండ్ విజయ్.

నాకు నమ్మకంలేదు. వాళ్ళ ఆశేకానీ కాన్సర్ వచ్చింతరువాత బతకడం నూటికి ఒక్కశాతం జరుగుతుందేమో. సిగరెట్ కాల్చాలన్నకోరిక. కాల్చేయోగంలేదు, కాల్చకూడదని చెప్పారు.

హాస్పిటల్లో ఎవరన్నాచూస్తే చాలా గొడవై పోతుంది.

శారదా, విజయ్ కలిసీపాటికి నా కోసం కారియర్‌తోసహా రావల్సిందే. కానీ ఎందుకో ఆలస్యం అయిందీరోజు.

వారంరోజులుగా గమనిస్తూనే వున్నాను. వారిద్దరూ ఎంతో అన్యోన్యంగా. హుషారుగా వుంటున్నారు. ఈ స్థితిలో అది నా కెంతో తృప్తినిస్తోంది.

నేనుపోయినా ఏ వెలితీ లోటూ లేకుండా విజయ్ శారదని కాపాడగలడు. నాకు కావల్సిందికూడా అదేమరి. మెల్లగాలేచి లాన్స్ లోకి నడిచాను.

అక్కడక్కడా పేషంట్లు. వాళ్ళతాలూకు

---

నా గుండెల్లో లావా ప్రవహిస్తోంది. చరిత్రలో ఇలాంటి కోరికని ఓ మగాడు కోరడం ఇదే ప్రథమం కావచ్చు. కాని శారద జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే, ఆమెకి న్యాయం జరగాలంటే నా కోరిక తప్పుకాదు. పాతికేళ్లు నిండని శారద భవిష్యత్తు చీకటి కాకూడదు . . .

---

మనుషులతోనూ అక్కడ కాస్తంత సందడిగా వుంది. శీతాకాలం కావడంచేత చీకటి అలుము కొచ్చేస్తోంది. చలిగాలికూడా తిరిగింది.

అది రెడ్‌హిల్స్ రోడ్డు. ఆ రోడ్డు ఎక్కువ ట్రాఫిక్‌తో చాలా ఇరుకుగా వుంటుంది.

లాన్లో చేతులు తలకింద పెట్టుకుని పడు కున్నాను.

నేను ఎందుకు పుట్టాను ?

అసలెందుకు పెరిగాను ?

చావు చాలాదగ్గరలోవుంది.

బ్రతుకుపైన ఆశని చంపుకోలేక పోతు న్నాను. శారదనీ, మనసులో పెంచుకొన్న అనురాగాన్ని, ప్రేమనీ, కోరికల్ని ఈ ప్రపం చాన్ని వదిలి చచ్చిపోవాలి.

ఆ క్షణంలో ఒంటరితనంతో నా కెవరూ లేరన్న ఓ భావంతో ఏడుపొచ్చింది. నేను దిక్కులేనిచావు చావనుకదా ? అన్న అను మానం మనసులో ఏదో మారుమూల కదలగా భయంతో వణికి పోయాను.

ఏడుపొస్తోంది.

ఏడ్చి ప్రయోజనం ?

ఏడిస్తే చావురాకుండా మానేస్తుందా ?

నా కళ్లు అంతలోనే మెరిశాయి. శారదా, విజయ్ కలిసివస్తున్నారు. ఒకళ్ళవొకళ్లు తగు లుతూ, నవ్వుతూ నడుస్తూవస్తున్నారు.

శారదలో యింత త్వరగా మార్పు వస్తుం దని నేను అనుకోలేదు.

"సారీ, చాలా ఆలస్యం అయిపోయింది. మీరేమనుకున్నారో ఏమో ?" అంది శారద నా దగ్గరగావస్తూ అదరంగా

శారదకేసి తృప్తిగా చూశాను.


"శారదా !" అన్నాను ఆనందంగా.

శారద నా పక్కగా కూర్చుంది. శారద కళ్ళలో ఏదో వెదకాలన్న ప్రయత్నం చేశాను. నేను చచ్చిపోతానన్న భయం ఇప్పుడు ఆ కళ్ళలో మచ్చుకి సైతం కనబడలేదు నాకు.

"చూడు శారదా, నీ ఆనందమే నాకు కావాలి. నువ్వు అసలు రాకపోయినా నేను ఏమీ అనుకోను." అన్నాను ఆమెకేసిచూస్తూ.

"అదేరా నీతోవచ్చిన పెద్దచిక్కు. అన్నిం టికీ వేదాంతం మాట్లాడతావు." అన్నాడు విజయ్ చిరాగ్గా.

"లేదురా విజయ్, నేనుపోతే శారద ఏమై పోతుందోనని ఇన్నిరోజులూ నేను కుళ్ళి కుళ్ళి ఏడ్చాను. పట్టుమని పాతికేళ్ళన్నా నిండని ఈ అమాయకురాలి జీవితాన్ని గాలికివదిలి పోవల్సి వస్తుందని అల్లాడిపోయాను. కానీ నువ్వు



దేవుడివిగా విజయ్. శారద జీవితాన్ని తిరిగి నవవసంతం చేయడానికి అంగీకరించావు. థాంక్స్ నాకు అదిచాలు. మీరిద్దరూ సుఖంగా నూరేళ్లు బతకాలి. అప్పుడే నా ఆత్మకిశాంతి." అన్నాను ఆవేశంగా.

విజయ్ నా మాటలకి చాలా అనీజీగా కనపడాడు జేబులోంచి సిగరెట్ పెట్టెతీసి వెలిగించాడు. శారద ఎటోచూస్తున్నదానిలా చూస్తూ కళ్ళొత్తుకోడం నేను చూడకపోలేదు.

శారద. పిచ్చిశారద నా జీవనజ్యోతి. నా ప్రాణం నా సర్వస్వము శారద

శారద ఏమైపోవాలి? నాకేడుపొస్తోంది. ఇంకా ఎన్నిరోజులిలా. ఈవ్యాధి రానేకూడదు వస్తే జీవితంపైన ఆశలు పోయినట్టే తగ్గినట్టు కనిపించినా. మహమ్మారిలా మళ్ళీ ఎప్పుడో విరుచుకు పడుతుంది.

ఎంతముంద?

సిగరెట్ తాగితే, తాగుడికి అలవాటుపడితే కారం ఎక్కువ వాడితే. కాన్సర్ వస్తుందంటారు. కానీ ఏ పాపం ఎరుగని పసిపిల్లలకీ వస్తున్నదీ మహారోగం. ఏ దురలవాట్లు లేని ఆడవాళ్ళకీ వస్తోందీ రోగం.

అసలెందు కొస్తోంది?

'సైన్సు ఇంతగా అభివృద్ధిచెందింది. మనిషి సాక్షాత్తు చంద్రుడిపైన కాలు పెడుతోన్న ఈ కాలంలోకూడా ఈ కాన్సర్ వ్యాధిని పారద్రోలగలిగే మందులు కలిపెట్టలేదా విజ్ఞానశాస్త్రం?'

ఆలోచనలు కాలిపోతున్నాయి ఓ పక్క. మనసుని మండిస్తోంది. బాధ. వ్యధ. దుఃఖం. ఆవేదన ఇవన్నీ నాలోంచి ఒక్కసారిగా బయటపడ్డానికి శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నాయి

"ఒక్కసిగరెట్ ఇవ్వా" అన్నాను విజయ్‌ని.

విజయ్ కోపంగా చూశాడు.

"సీదైన్ స్మోకింగే నిన్నీస్థితిలోకి తెచ్చింది. ఇంకా సిగరెట్ కాల్చాలనివుందా?" అన్నాడు విజయ్.

"నాలుగు రోజులపాటు మీ మర్యాకూడా వుండనీకుండా తెచ్చి ఈ ఆస్పత్రిపాలుచేశారు. నేను బతికి బట్టకడితే కదురా! కాస్తంత సుఖంగా అయినా చావనీండిరా నా బా అన్నాను.

"నువ్విలాంటి మాటలు మాట్లాడితే నేను ఈ ప్రాంతాలకికూడారాను" అన్నాడు విజయ్ కోపంగా.

"కవీసం పోయినప్పుడన్నారావా?" అను కోకుండా అడిగాను వాడ్ని.

"శీనూ, ఎందుకురా ఇలాంటి మాటలతో చంపుతావు. నిన్ను దక్కించుకోవాలనేరా నా ప్రయత్నం." అన్నాడు బాధగా విజయ్.

శారద ఏడుస్తోంది. నేను అనవసరంగా వాళ్ళని బాధపెట్టానా! అనిపించింది.

శారదని నేను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. విజయ్ నా స్నేహితుడు. అతని సహాయంతోనే శారదని నేను పెళ్ళిచేసుకోగలిగాను. మా పెళ్ళయి రెండేళ్లుకాలేదు. మా పెళ్ళితో మా యిద్దరివైపు బంధువర్గాలతోనూ మాకు సంబంధాలు తెగిపోయినయి.

మా యిద్దర్నీచూసి విజయ్ ఒక్కడే ఆనందించిన మనిషి. వాడేమాకు మిగిలిన ఒక్కగానొక్క మనిషి.

కానీ మృత్యువు చూపు నా పైన పడింది. ఒక్కసారి కళ్లు మూసి తెరిచాను.

అందుకే ఆ రోజు విజయ్‌ని అడిగాను.

"విజయ్" పిలిచాను.

"ఏమిటి?" అడిగాడు.

"నువ్వు నాకో మాట ఇవ్వాలి" అడిగాను

నా మాటకి విజయ్ మెల్లగా నవ్వి "అడగా. నీ కోసం అవసరం అయితే నా ప్రాణాన్ని అడ్డేస్తాను" అన్నాడు.

"నేను సీరియస్‌గానే అడుగుతున్నాను. పరిహాసం కాదు" అన్నాను.

అప్పుడు శారద కూడా నాపక్కనే వుంది.

"చెప్పు" అన్నాడు.

"నా చేతిలో చెయ్యివేసి చెప్పు విజయ్. నేనేం అడిగినా కాదనకూడదు"

విజయ్ బాధగా నాకేసి చూశాడు.

"నువ్వు అనవసరంగా బాధ పడుతున్నావు శీనూ"

"బాధ నాకెందుకురా. విన్నూ. శారదని చూస్తూ బాధనెప్పుడో మర్చిపోయాను"

"నువ్వు అధైర్యపడకు. నీకు తప్పకుండా నయమవుతుంది"

వాడి మాటలకు నాకు నవ్వు వచ్చింది.

"విజయ్ నేను పోతే శారద అన్యాయమైపోతుంది. ఒంటరిదై పోతుంది. నా శారద దిక్కులేని మనిషిలా అలమటించకూడదు" ఆవేశంగా అన్నాను.

"నువ్వు ఊరికే ఆవేశపడకు, శారదకే భయమూ లేదు" అన్నాడు విజయ్.

విజయ్ నాకు అభయం ఇచ్చాడు. అంటే నేను బతుకుతానన్న ఆశ వాడిలోనూ లేదని నాకు వాడి మాటలవల్ల తెలిసిపోయిందిప్పుడు.

"నాకు తెలుసురా, నా కోసం నువ్వు ఏమైనా చేస్తావని. అందుకే అడుగుతున్నాను. శారదని నువ్వు పెళ్ళి చేసుకోవాలి" అన్నాను.

వాళ్ళిద్దరూ బాంబు పడినట్టుగా ఉలిక్కిపడ్డారు.

"శీనూ" ఇంచుమించుగా అరిచాడువిజయ్.

"ఏమండీ, ఏమిటండీ యీ మాటలు. మీకు న్యాయంగా వుందా చెప్పండి. అంతకంటే నన్ను....నన్ను చంపేయండి" అంది ఏడుస్తూ శారద మొహాన్ని చేతుల్లో కప్పేసుకొంటూ.

నా గుండెల్లో లావా ప్రవహిస్తోంది. చరిత్రలో ఇలాంటి కోరికని ఓ మగాడు కోరడం ఇదే ప్రథమం కావచ్చు. కానీ శారదజీవితాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే, ఆమెకి న్యాయం జరిగాలంటే నా కోరిక తప్పుకాదు. పట్టుమని పాతికేళ్లు నిండని శారద భవిష్యత్తు చీకటి కాకూడదని నా అభిమతం.

"అవున్రా విజయ్. నేను అన్ని విధాలా ఆలోచించే ఈ నిర్ణయానికొచ్చాను. ప్లీజ్ నాకు మాటివ్వరా. నా కళ్ళముందు శారద ఆనందంగా కనబడాలి, ఈ రోజు నుంచి మీరిద్దరూ ఒక్కటి ఒక్కటిగా బతకాలి" అన్నాను. అప్పుడు నా గొంతు జీరబోయింది.

వాళ్ళిద్దరూ ఏమీ మాట్లాడలేదు. మౌనంగా వెళ్ళిపోయారు.

మర్నాడు కలిసి వచ్చారు. నా మాటలకి వాళ్లు కొంత విలువ నిచ్చారన్న నిజాన్ని నా మనసు గ్రహించింది. వాళ్ళలో మార్పు కూడా తేలిగ్గానే కనబడుతోంది.

నేను తృప్తిగా గాలి పీల్చుకున్నాను. నాలుగు రోజుల్లోనే విజయ్, శారద చాలా క్లోజ్‌గా తిరగడం చూసి మరింత సంతోషం కలిగింది నాకు.

రోజూ వాళ్ళిద్దరూ వస్తున్నారు. ఒకళ్ళకొకళ్ళు తగులుతూ, నవ్వుతూ పేలుతూ.... వస్తున్నారు.

"ఇప్పుడు శారద నాకేమీ కాదా?" అనిపించింది. నా సందేహానికి నాకే నవ్వూ బాధ కలిగేయి. దేవుడున్నాడో లేదో కానీ. నేను తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తాడో లేదోగాని శారదకి ఓ దారి చూపించాననే ఆనందం మాత్రం నా గుండెల్లో నిండిపోయిందిప్పుడు.

శారద తలపైన చేత్తో నిమిరాను.

శారద ఏమనుకుందో ఏడుపుని ఆపేసింది.

"రేపు నీకు ఆపరేషన్ చేస్తారు" అన్నాడు విజయ్.

మాట్లాడకుండా విన్నాను నేను.

వెళ్ళడానికి లేచారిద్దరూ.



**దర్పం**

బజార్లో రామారావుకి శ్యామరావు ఎదురయ్యాడు.

"శ్యామ్.... నువు కనిపించావ్ లేకపోతే అవమానంతో చచ్చేవాడిననుకో...." అన్నాడు రామారావు


"ఎందుకు?" అడిగాడు శ్యామారావు.

"ఏంలేదు. ఈ షాపులో వంద రూపాయల సరుకులుకొన్నా కానీతీరాచూస్తే పర్సు ఇంటి దగ్గర మరిచిపోయివచ్చా.... నువు సహాయంచెయ్యాలి" అడిగాడు రామారావు.

వెంటనే శ్యామారావు ఓ రూపాయి తీసి ఇచ్చాడు. "ఇంటికి రిక్షాలో వెళ్ళి పర్సు తెచ్చుకో" అన్నాడు.

—సి హెచ్. భావనారాయణ (గోదావరిఖని)

వచ్చే వారం — సాయికృష్ణప్రసాద్





### ఖర్మ

ఓ ముసలాయన చేతికర్రతో నెమ్మదిగా ఆఫీసులోకి వచ్చాడు. తిన్నగా మేనేజర్ దగ్గరకెళ్ళాడు

"ఈ ఆఫీసులో మమతారావు అని నా మనవడు పనిచేస్తున్నాడు, కాస్తపిలిపిస్తారా" అడిగాడు.

"లేదండి అతను మీ పెద్ద కర్మ అని సెలవుపెట్టి వెళ్ళాడు" అన్నాడు మేనేజర్

—సిహెచ్. భావనారాయణ (గోదావరిఖని)

"ఇంటికేనా?" అడిగాను.

"కాదు. రవీంద్రభారతిలో శోభ డాన్స్ ప్రోగ్రాం వుంది. వెళితే అక్కడికి. లేకపోతే ఇంటికి" అన్నాడు విజయ్.

వాళ్ళు వెళ్ళిపోయారు.

మర్నాడు నన్ను ఆపరేషన్ థియేటర్లోకి తీసికెళుతుంటే శారద కన్నీళ్ళు పెట్టుకుంది. విజయ్ ఎటో చూస్తూ నిలుచున్నాడు వాళ్ళు దిగులుగా వుండడం నాకు నచ్చలేదు.

"విజయ్" అని పిలిచాను.

వాడు నాకేసి దిగులుగా చూశాడు.

"శారదని జాగ్రత్తగా చూస్తావు కదూ? గుడ్‌బై" అన్నాడు ఆర్తితో.

శారద ఏడుస్తోంది.

స్ట్రెచర్‌ని ఆపరేషన్ థియేటర్లోకి తీసికెళ్ళారు.

* * *

విజయ్, శారదా ఆనందంగా నా ముందు కూర్చున్నారు. ఆపరేషన్ సక్సెస్ అయింది.

నేను బతికి బయటపడ్డాను మరో పది రోజులు హాస్పిటల్లోనే వుండాల్సివచ్చింది. ఈ పదిరోజుల్లోనూ విజయ్, శారదా మరింత వుత్సాహంగా రావడం, వెళ్ళడం చూస్తుంటే నాలో ఏదో మార్పు కలిగింది.

శారద అతనితో అంత చనువుగా వుండడాన్ని నా మనసు భరించలేక పోతుందిప్పుడు. కానీ ఏం చేయడానికి తోచక నిస్సహాయంగా వుండిపోవాల్సి వచ్చింది.

నన్ను డిస్‌చార్జి చేశారు. తగినంతవిశ్రాంతి దానికి తోడుగా బోలెడన్ని మందులు రాశారు డాక్టర్లు.

శారద నన్ను శ్రద్ధగా చూసుకొంటోంది. అయినా శారదని చూస్తుంటే నాలో ఏదో అనుమానం, బాధ, ఆవేదనా కలుగుతున్నాయి.

కావాలని నేనే వాళ్ళకి స్వేచ్ఛనిచ్చాను. శారదకి విజయ్‌తోగానీ సంబంధం వున్నదా అన్న దుగ్ధ నన్ను పీడిస్తోంది. కానీ శారద నాలోని భావాలు చదవకుండా జాగ్రత్తపడ్డాను.

సాయంత్రం అయిదవుతోండగా విజయ్ వచ్చాడు. నాతో కాస్సేపుమాట్లాడి 'శారదేది?' అడిగాడు. నాకు వళ్ళు మండిపోతోంది. నేనిక్కడ వుండగా ఎక్కడో వంటగదిలో పని చేసుకుంటున్న శారద కావల్సి వచ్చిందా వెదవకి అనుకున్నాను. కానీ నవ్వుతూ "కాఫీ చేస్తోంది" అన్నాను. ఆ మాటని నేను పూర్తి చేయందేనే విజయ్ వంట గదిలోకి వెళ్ళాడు.

విజయ్‌కి నా ఇంట్లో అలా తిరిగే చనువు ఇదివరలోనూ వుంది. కానీ ఇప్పుడది సహించలేకపోతున్నాను. వాడ్ని మెడపట్టి బయటికి గెంటాలనిపిస్తోంది.

నా అంతరాత్మ నాకు గట్టిగా చెపుతోంది. విజయ శారదతో.....ఆ ఆలోచనలు నా గుండెల్ని కాలుస్తున్నాయి. తలలో నరాలు తెగిపోతున్నాయి. నా భార్యతో వాడిని ఊహించలేని ఆ నిజాన్ని భరించడం ఎంత కష్టం?

ఆడా-మగా వాళ్ళకి స్వేచ్ఛ. తగినంత అవకాశం దొరికినప్పుడు అందునా ఆ ఆడదాని భర్తే వాళ్ళకి అవకాశాన్ని కల్పించి 'మీరిద్దరూ ఈ రోజునుంచి ఒకటిగా బతకాల'ని వాళ్ళని కోరినప్పుడు, అవకాశాన్ని జారవిడుచుకునేంత తెలివితక్కువతనం ఏ మనిషిలోనూ వుండదు.

శారద వెనకే కాఫీ కప్పు పట్టుకుని వచ్చాడు విజయ్.

"ఏమండీ! విజయ్ సినిమాకి వెళదామంటున్నాడు. ఏమంటారు?" అడిగింది శారద.

నేనోసారి ఆ ఇద్దర్నీ చూశాను.

నాకు ఆవేశం ఉప్పెనలా ముంచుకొస్తోంది. కసిగా వుంది.

ఉక్రోషంగా వుంది.

నా చేతకానితనానికి ఏడుపొస్తోంది. కానీ బయటపడి వాళ్ళముందు తేలిక కాలేని నా వ్యక్తిత్వం ప్రతిక్షణం నన్ను ఆపుతోంది.

"మీరిద్దరూ వెళ్ళండి" అన్నాను పరీక్షగా చూస్తూ.

"అదెలా మీరు లేకుండా?" అంది శారద.

"వెళితే తప్పేముందీ! ఇదివరలో వెళ్ళలా? అలాగే" అన్నాను.

నా మాటలు వాళ్ళకి గుచ్చుకునేలా అన్నాను.

వాళ్ళను మాటలతో పొడిచిపొడిచి చంపాలనుంది.


## నూతన యవ్వనం పొందండి.



సెక్స్ వ్యాధులను నివారించుటలో ప్రఖ్యాతి గాంచిన సెక్సు వైద్యులు. జీవితసుఖము లేనివారు. నరముల బలహీనత, ధాతు బలహీనత, సర్వవిధముల శక్తిని వృద్ధి చేయుటకు శక్తివంతులుగా' యవ్వన సంతోషములతో ఆనందమనుభవించండి. అనేక విధములుగా సాధారణ చికిత్స వలన ప్రయోజనము లేక విసుగు చెందిన వారు సర్వ విధముల సుఖము పూర్తిగా పొందియున్నారు. మీరు నిరుత్సాహముగా చాలాకాలమునుండి బాధపడుతున్నట్లయితే మాతో సంప్రదించండి దీర్ఘరోగములకు, చర్మ వ్యాధులకు చికిత్స పొందవచ్చును. సెక్స్ బలహీనతలకు జయప్రదముగా చికిత్స చేయునని ప్రసిద్ధి పొందియున్న ప్రధాన వైద్యులు ...

**కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు LIMS**

మహంకాళీ వీధి, సికింద్రాబాద్. (మహంకాళీ పోలీస్ స్టేషన్ వెనుక)

సంప్రదించు సమయం: ఉదయం 8 నుండి 12 వరకు
పగలు 3 నుండి 7 వరకు

సలహాఫీజు రు. 8 లు. మందుల చార్జీలు ప్రత్యేకం.

నోట్ ప్రతినెల, 4-5 తేదీలలో విశాఖపట్నం, హోటల్ ఊటి, డాబాగార్డెన్స్ ఫోన్: 62493
ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకే

"కద్దుశే శారదా! వాడు రాసవ్పుడు ఏం చేస్తాం?" అన్నాడు విజయ్.

రెండ్నెల్లయింది. నా ఆరోగ్యం పూర్తిగా మెరుగైంది. నేను సంపూర్ణ ఆరోగ్యవంతుడ్ని అయ్యాను. శారదని దగ్గరికి తీయాలన్నా తీయ లేని అసమర్థత నన్ను పీడిస్తోందిప్పుడు. శారద నన్ను చేరాలని చేసే ప్రయత్నం చూసినప్పుడు ఓ విధమైన ఏవగింపు కలుగుతోంది నాకు.

నాలో మోరల్ చచ్చిపోయింది. ప్రతిక్షణం నన్ను, శారదని, విజయ్‌నిగురించిన ఆలోచనలు నా బుర్రని తొలిచేస్తూ నన్ను చిత్రహింస పెడుతున్నాయి. నేను భరించలేని పరిస్థితి ఏర్పడింది.

నేను బతికి బయటపడినందుకు వాళ్ళు ఆనందంగా వున్నట్లు నటించడానికి ప్రయత్ని స్తున్నట్టుగా అనిపిస్తోంది నాకు. నేను చావ లేదని వాళ్ళు బాధపడుతున్నారా? అన్న సందేహం కూడా నాకు లేకపోలేదు.

నేను వాళ్ళని తప్పుగాగానీ అంచనా కడు తున్నానా? మనసులో జ్వాల రగిలి రగిలి ఎదురుగా వున్నవాళ్ళందర్నీ దహిస్తుందా అనిపి స్తోంది.

మనశ్శాంతి లేదిప్పుడు.

సుఖమైన నిద్రలేదు.

దీనికి కారణం?

శారదా?

విజయ్?

ఎవరు? ఇందులో ఎవరు? ఇద్దరూనూ.

రెండు చేతులూ నాయిస్తేనే తప్పట్లు మ్రోగేది. ఆ సంగతి లోకవిదితం. కాదనగల దమ్ములు ఎవరికీ వుండవు.

ఆరోజు నేను హాస్పిటల్‌కి వెళ్ళి ఇంటికి తిరిగొచ్చేసరికి వంటగదిలోంచి నవ్వులు వినబడినయి. నేను ఆవేశంతో వణికిపోయాను. గబగబ లోపలికి వెళ్ళి చూశాను. విజయ్ శారదవెనుక నించొని ఏదో చెబుతున్నాడు. శారద నవ్వుతోంది అతని మాటలు వింటూ. సలసల మరిగిపోతున్న రక్తం నన్ను హేళన చేస్తోంది. ఛాలెంజి చేస్తోంది. నువ్వు ఫూల్‌వి అని పరిహాసం చేస్తోంది.

వెళ్ళి కుర్చీలో కూలబడ్డాను. పది నిమిషాల తర్వాత విజయ్ నా గదిలోకివచ్చి చూసి.

"అరే! నువ్వొచ్చి ఎంతసేపయింది?" అన్నాడు.

"పావుగంటైంది" అన్నాను ముభావంగా.

విజయ్ నాకేసి అదోలా చూశాడు. ఆ చూపులో 'నువ్వు వెధవ్వి' అని వాడన్నట్టుగా అనిపించింది నాకు.

విజయ్ నాకెదురుగా కూర్చున్నాడు.

"నువ్వీమధ్య అదోలా వుంటున్నావ్?" అన్నాడు విజయ్.

"అబ్బే ఏం లేదు!" అన్నానే కానీ 'బోలె డుందిరా రాస్కెల్! ఇంకెప్పుడు నా కొంపకి రాకు. నా పెళ్ళాంతో మాట్లాడితే చంపేస్తాను' అని చెప్పాలనిపించింది. కానీ ఏదో అదృశ్య శక్తి నా గొంతుని నొక్కేసింది. ఏదవలేక వాడికేసి చూశాను.



కారియర్ మీల్స్

"ఈరోజు హోటల్ నుంచి కారియర్ తెప్పించుకుందాం" అన్నాడు సన్యాసిరావు, సరళతో.

"ఎందుకు? నాచేతి వంట తిని తిని మొహం మొత్తిందా?" మృదువుగా అడి గింది సరళ.

"లేదు. గిన్నెలు తోమి తోమి బోరు కొట్టింది" అన్నాడు సన్యాసిరావు.

-వి. హెచ్. భావనారాయణ (గోదావరిఖని)

విజయ్ సిగరెట్ వెలిగించాడు. నేను టీపాయ్‌పైన పేకని చేతిలోకి తీసుకొని కలుపు తుంటే శారద వచ్చి, "ఆడదామా?" అంది.

పేకని పక్కన పడేసి,

"నాకు తలనొప్పిగా వుంది. మీరిద్దరూ ఆడుకోండి" అన్నాను.

నా మాటలకి శారద చిన్నబుచ్చుకుంది.

విజయ్‌లేచి "వెళ్తాను" అన్నాడు.

"ఊఁ" అన్నాను.

అతను వెళ్ళిపోతుంటే శారదకేసి క్రీగంట చూశాను. అతన్ని నేనేదో వెళ్ళగొట్టినట్టుగా చూస్తోంది నాకేసి.

"మీరలా అంటే అతనేమనుకుంటాడు?" అడిగింది శారద.

"ఏమనుకొంటే నాకే?" అన్నాను

శారద నా మాటలకి విస్మయంగా చూసింది.

"మీరేనా ఆ మాటనేది? అందులో విజయ్‌ని" అంది.

"ఏం? అతన్నంటే అంత బాధ కొడుచు కొస్తోంది. అంత కావల్సినవాడా వాడు?" అన్నాను

శారద నాకేసి అదోలా చూసి లోపలికి వెళ్ళిపోయింది.

ఇక భరించడం నా తరంకాదు. అసలు దీనంతటికీ కారణం నేనేఅనిపిస్తోంది. ఆ రాత్రి పడుకున్నానేకానీ నిద్రపట్టలేదు.

'ఆలోచనలు పటుడింతయి' అన్నట్టుగా రాకాసి రూపాన్ని దిద్దుకొంటున్నాయి.

శారదకేసి చూశాను. నిద్రపోతోంది. పళ్ళు పటపట కొరికాను ఆవేశంతో పక్కనే వున్న దిండుని చేతిలోకి తీసుకున్నాను.

* * *

వైశ్లే — ఐ. శోభారాణి



విజయ్ శారద శవంకేసి చూశాడు. అతని కళ్ళనిండా నీళ్ళు. నేను కిటికీదగ్గరగా నించున్నాను.

విజయ్ ఒక్కో అడుగే వేస్తూ నా దగ్గర కొచ్చాడు. నా భుజంపైన చెయ్యివేశాడు బలంగా విజయ్.

"భ్రష్టుడా! మొహం ఎందుకురా దాచుకుంటావు. శారద నీకేం అపకారం చేసిందిరా దౌర్భాగ్యుడా! ఆమె దేవత రాస్కెల్" అన్నాడు విజయ్

"ఆపు!" అరిచాను కోపంగా.

"అవునురా! తప్పు మాదే. నువ్వింత వెధవ్వి, దౌర్భాగ్యుడివి అని తెలిస్తే నిన్ను బతికించేవాళ్ళం కాదురా! నిన్నూ, మారుతున్న నీ వాలకాన్ని నేనెప్పుడో చదివాన్రా ఇడియట్. నీ ఆనందంకోసం నీ మాటకి మేం కట్టుబడినట్టుగా మేము నటించామే కానీ, నువ్వు నువ్వనుకునేంత నీచమైన సంబంధం మామధ్య లేదురా! శారదని నా చెల్లెల్లా చూసుకున్నాను నీకోసం పుట్టింటికిదూరమైన ఆమెని ఓ అన్నలా ఆదుకున్నాను. నీకోసం నటించలేక ఆ పుణ్యమూర్తి ఎంత నరకం అనుభవించిందో నీకు తెలీదురా స్కౌండ్రల్! ఆమె సౌభాగ్యం నిలవాలని నేను చేసినదానికి ఫలితం ఈ రూపం దాలుస్తుందని నేనూహించలేదురా దుర్మార్గుడా! తిడుతున్నాడు విజయ్.

వాడి మాటలకు నా బుర్ర పనిచేయటం మానేసింది. శారదనిగురించి నేనెంత పొరబడ్డానో, నేను చేసిన తప్పు ఏమిటో నాకు పూర్తిగా తెలిసింది. కళ్ళు తెరిచాను నా గుండె బద్దలయింది. శారద కేసి చూశాను.

నా శారదని నేనే నా చేతులారా చంపేశాను నాలోని అనుమాన పిశాచం ఆమె ప్రాణాన్ని బలిగొంది. నేను హంతకుణ్ణి. పిశాచిని. నేను అప్పుడే చచ్చిపోయి వుంటే ఈ దారుణం జరిగేది కాదు.

విజయ్‌కేసి చూడలేక తల దించుకున్నాను.

ఈ అపరాధానికి శిక్ష అనుభవించడానికి సిద్ధంగా వున్నానిప్పుడు. అమాయకురాలు, నిరపరాధి అయిన శారద పాలిట మృత్యువునయ్యాను. మృత్యుముఖంనుండి నన్ను తప్పించి తానే మృత్యువాతబడింది.

నేను మనిషినేనా? నాలో వుంది రక్తమేనా?

కాదు నేను మనిషిని కాదు. పిశాచిని!

ఇంట్లోనుండి బయటికి నడిచాను.

ఆ రోడ్డు పోలీస్ స్టేషన్‌కి దారితీస్తుంది.

నా అడుగులు వేగంగా పడుతున్నాయి. ✱


## జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



### జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతునొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

### జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే కావాలి.

### కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది